ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, డిసెంబర్ 11, 2009

పదవ సమావేశము, సంపుటము VIII, నంబరు. 5

విరోధినామ సంవత్సర మార్గశిర బ.10

**FRIDAY, THE 11TH DECEMBER, 2009**

**TENTH SESSION, VOLUME VIII, NO.5**

**20 AGRAHAYAN, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, డిసెంబర్ 11, 2009

### విషయ సూచిక

1.సభా కార్యక్రమము :
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమధానాలు :

3. సంతాప ప్రతిపాదన :
విషయం : ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ఆకేపాటి చెంగల్ రెడ్డి గారి మృతి గురించి.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు :

5. సభా సమక్షంలో పెట్టిన నివేదిక :

6. విజ్ఞప్తి :
విషయం : రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుట గురించి.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2009, డిసెంబర్ 11వ తేది, శుక్రవారం**
**పదవ సమావేశపు ఐదవరోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. CHAIRMAN: I will take-up the Question Hour.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : కాలింగ్ ఎటెన్షన్ ఇచ్చాము సార్.

మిస్టర్ ఛైర్మన్ : కాలింగ్ ఎటెన్షన్ ఇప్పుడు అడుగుతారా? I have already directed the Secretary, Legislature Secretariat to take action with regard to your Notice of Calling Attention.

శ్రీ విటపు సుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : ఇది ప్రత్యేకమైన అంశం. దీనికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక మాట వినండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : సార్, బయట ఆంధ్రరాష్ట్రం మండిపోతున్నది. సార్, ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. బయట పోరాటం జరుగుతున్నది. దానికి మద్ధతుగా మేము ఈ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోతున్నాము.

(సభనుండి బయటకు వెళ్లిపోయారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : సార్, తరువాత ఏదన్నా అవకాశం ఇస్తే మాట్లాడుతాను. మేము వాయిదా తీర్మానానికి ప్రతిపాదన చేశాము. ఈ ప్రభుత్వానికి ఒక మైనింగ్ పాలసీ ఉందని అన్నారు. ఓబుళాపురం గనులలో అవకతవకలు జరిగాయని సిబి ఐ దాడులు జరుగుతున్నాయి. అందువలన మన సభ రెగ్యులర్ కార్యక్రమాలు వాయిదా వేసుకుని అత్యవసరం అంశంగా ఈ అంశాన్ని భావించి ఓబుళాపురం అంశం మీద చర్చించితే రాష్ట్రప్రజలకు, ఖజానాకు మంచిదని మా అభిప్రాయం. దయచేసి ఎలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ విటపు సుబ్రహ్మణ్యం : సార్, ఈ రోజు హౌస్‌లో హాజరు తక్కువగా ఉంది. చాలామంది ఎంఎల్‌సిలు లేరు. వారంతా రాజీనామా చేశారని మీడియా ద్వారా తెలుస్తోంది. దానిమీద ఏ చర్య తీసుకోకుండా మొక్కుబడిగా సభ నడపడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దానిపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః రూల్స్‌ప్రకారం నడుపుతున్నాను .

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః కోరం అంటే ఏమిటి సార్ ?

మిస్టర్ ఛైర్మన్ ః ఇన్ని సంవత్సరాల నుండి ఉండి కోరం అంటే తెలియదని మాట్లాడితే ఎట్లా? మోహన్‌రెడ్డిగారు ఏమన్నా అడుగుతారు. వారికి అన్నీ తెలుసు, అయినా కూడా నా ద్వారా చెప్పించాలని అడుగుతారు. ఓబుళాపురం మైనింగ్ గురించి బిఏసిలో రెయిజ్ చేశారు. మీ మాట ప్రకారం కమిటీలో డిస్కస్ చేశాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః సార్, ఈ రోజు డిస్కస్ చేయాలని అడుగుతున్నాము. మిగిలిన అంశాలు పక్కకుపెట్టి దీనిని ప్రాధాన్యతా అంశంగా గుర్తించి చర్చించాలని అడుగుతున్నాము. మీ ఆదేశం ప్రకారం చేస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, రాజీనామా చేసిన సభ్యులను పిలిపించే ప్రయత్నం చేయండి. వారు లేరు కదా?

మిస్టర్ ఛైర్మన్ ః ఓబుళాపురం గురించి మాట్లాడుతుంటే మీరు మాట్లడుతున్నారు . మీరు పోయివచ్చారు కదా ! అక్కడకు వెళ్లి మీరేమి చూశారో మాకు తెలియదు . We have a Short Discussion on that subject, we will take it up.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, అక్కడకు వెళ్లాము, మా అభిప్రాయాలను స్పీకరుగారికి రాసి ఇచ్చాము . దానిపైన చర్యలు తీసుకోవాలి .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) ః అధ్యక్షా, ఇది పెద్దల సభ కాబట్టి చాలా మంది గౌరవ సభ్యులు రాజీనామా చేసిన అంశం పత్రికలలో చూచి, మాకు చాలా బాధ కలిగింది . దానిపైన ఆలోచన చేసి అందరిని పిలిపించి మాట్లాడితే బాగుంటుంది . సభ సజావుగా నడుస్తుందని భావిస్తున్నాను . మీరు ఆమోదించలేదు కాబట్టి సభకు వచ్చేదానికి అవకాశం ఉందని అక్కడ స్పీకరుగారు చెప్పిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాను .

మిస్టర్ ఛైర్మన్ః గౌరవ సభ్యులు కేవలం 6 మంది రాజీనామా చేస్తూ ఇప్పటివరకు నాకు లెటర్లు అందించారు

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః 38 మంది అని పేపర్లో వచ్చింది . దయచేసి గౌరవసభ్యులు సహకరిస్తే బాగుంటుంది .

MR. CHAIRMAN: I am conducting the business in accordance with the Rules of Procedure and Conduct of Business of the House.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, కాల్ ఎటెన్షన్ నిన్న ఇవ్వడం జరిగింది . ప్రత్యేక రాయలసీమ అంశం గురించి చర్చించడానికి ఇచ్చాము .

MR. CHAIRMAN: I will look into it.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (తూర్పుగోదావరి) : ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ .............

మిస్టర్ ఛైర్మన్ : అవకాశం ఎవరిచ్చారు? ఇవ్వలేదు. You cannot take the time of the House without my permission.

SRI PUVVADA NAGESHWARA RAO: If you allow a discussion on the said subject, we will welcome it and we all will participate in it.

మిస్టర్ ఛైర్మన్ : మీరు మాట్లాడాలనే ఉత్సాహంతో మాట్లాడుతున్నారు .

ఉ.10.10

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, వారు మాట్లాడతాను అంటే మాకు అభ్యంతరం లేదు, నేను వాయిదా తీర్మానం ఇచ్చాను కాబట్టి, మాకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు మాట్లాడారు, ఆయనకు ఇన్స్పిరేషన్ ఇచ్చారు. స్టార్ట్ చేసింది మీరు.

SRI PUVVADA NAGESHWARA RAO: Mr. Chairman, Sir, if you allow some sort of discussion on that subject, we too will participate in it as it will be the House property.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ముందుగా వచ్చి వుంటే మీకు అవకాశం ఇచ్చి వుండే వాడిని.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : సర్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు పేపరూ ఇవ్వరు, టైమూ ఇవ్వరు, రాజులండీ రాజులు, ఈస్ట్ గోదావరి రాజులు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : నేను నిన్ననే కాల్ అటెన్షన్ ఇచ్చాను.

MR. CHAIRMAN: I have already directed the officials concerned to take action and it will be posted during the current session itself. Most probably I will see that it would be posted for discussion during the course of next week. You please contact the officials concerned.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : నాకేమీ రాలేదు సర్.

మిస్టర్ ఛైర్మన్ ః నిన్ననే ఇస్తే, ఇవాళ వస్తుందా ?

( సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు , శ్రీ తిరుమల శ్రీనివాసులు, శ్రీ రాయపాటి శ్రీనివాస్ తమ తమస్థానాలలో లేచి నిలుచున్నారు. )

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః సర్, ఏది ఏమైనప్పటికీ కూడా ఈ రోజు రాష్ట్రంలో వున్న పరిస్థితులను ఒకసారి అవగాహన చేసుకుంటే, అక్కడ ఆంధ్ర ప్రాంతం కాని, రాయలసీమ ప్రాంతం కాని అగ్నిగుండంగా మారి, ప్రజానీక మంతా ఎంతో ఉవ్వెత్తున ఉద్యమానికి ఉద్యుక్తులై ముందుకు వెళుతున్న ఈ తరుణంలో, అందరూ కూడా సంఘటితంగా వుండాలని, అరమరికలు లేకుండా వుండాలని, ఏ విధమైన భేద భావాలు లేకుండా సమైక్యంగా వుండాలనే భావనతో వున్న ఈ పరిస్థితులలో మనమందరమూ కూడా మా పార్టీ తరపున కాని, మా తరపున కాని, విజ్ఞప్తి చేసేదేమిటంటే,

(అంతరాయం)

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో వుండే కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలసికట్టుగా ముందుకు వెళతున్నాము కాబట్టి మేము చెబుతున్నాము. కాంగ్రెస్ పార్టీ కూడా అందులో వుంది.

(తీవ్ర అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది)

MR.CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః సర్, నేను నా ప్రొటెస్ట్ చేస్తూ బయటకు వెళ్లిపోతున్నాను.

(శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ తిరుమల శ్రీనివాసులు, శ్రీ రాయపాటి శ్రీనివాస్ సభనుంచి నిష్క్రమించారు)

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

<u>పి.ఎ.సి.ఎస్ లలో వ్యయము, మానవ వనరులు</u>

ప్రశ్న నెం. 31 (3191)

సర్వశ్రీ కచ్చా జార్జ్ విక్టర్ (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి), ఎంవిఎస్ శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :

గౌరవనీయులైన సహకార శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్‌ల) వ్యయం, సిబ్బందికి సంబంధించి నాబార్డు ఏవైనా మార్గదర్శక సూత్రాలను రూపొందించిందా ;

(ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ;

(ఇ) ప్రమాణాలను అతిక్రమించి అధిక వ్యయానికి, అధిక సిబ్బందిని కలిగి వుండడానికి పాల్పడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వివరాలు ఏమిటి ;

(ఈ) ప్రమాణాలను విధించడానికి ముందు పదవీ విరమణ చేసిన అధిక ఉద్యోగులు ఎంతమంది ;

(ఉ) ఈ విషయంలో తీసుకున్న దిద్దుబాటు చర్యలు ఏమిటి ?

సహకార శాఖా మంత్రి ( శ్రీ ఆర్. వెంకటరెడ్డి ) :

(అ) అవునండి

(ఆ) నాబార్డు మార్గదర్శక సూత్రాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ( పిఏసిఎస్‌లు) చెల్లించే సామర్థ్యంను కలిగి వుండాలి. దీనిని, పిఏసిఎస్‌లు తప్పనిసరిగా 3 సంవత్సరాలపాటు నిరంతరాయంగా లాభాలతో వుండి నష్టాలు పేరుకోకుండాను, యాజమాన్య వ్యయం 40–50 శాతం స్థాయిలోను, సిబ్బంది వ్యయం మొత్తం ఆదాయంలో 20–30 శాతం స్థాయిలో వుండాలని ప్రమాణాలు నిర్ణయిస్తాయి.

(ఇ) లేదండి

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ ఎంవిఎస్ శర్మ : సర్, తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పిఏసిఎస్‌లలో క్యాడర్ ఉద్యోగులు, డీ క్యాడరైజ్డ్ పెయిడ్ సెక్రటరీలు 12000 మంది మేరకు వున్నారు. వీరి సమస్యల మీద హౌజ్‌లో తమరికి ఒక పిటిషన్ ఇచ్చాము. ఆ పిటిషన్ ఇచ్చిన సందర్భంగా మొత్తం పని చేస్తున్న 10000 మంది సిబ్బందికి సమాన వేతనాలు ఇస్తామని పిటిషన్ కమిటీ ముందు ఒప్పుకున్నారు. కాని ఇప్పుడు నాబార్డు గైడ్‌లైన్స్ పేరుతో సుమారు 10000 మందిలో 6000 మందిని తొలగించే నిర్ణయం తీసుకున్నారు. నాబార్డు గైడ్‌లైన్స్ 2009 జనవరిలో వచ్చాయి. అంతకు ముందు అపాయింట్ అయిన వారిని నాబార్డు గైడ్‌లైన్స్ పేరుతో తొలగించడం లేదా ప్రాథమిక సహకార సంఘాల యొక్క ఆర్థిక పరిపుష్టత బాగాలేదనే నెపంతో తొలగించడం అనే వైఖరిని ప్రభుత్వం తీసుకుంది. ఇది సరియైంది కాదు. 12000 మంది ఉద్యోగులను నాబార్డు గైడ్‌లైన్స్‌కు ముందు ఎవరైతే వున్నారో, వారందర్నీ కొనసాగిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీని ఇస్తుందా లేదా అనేది స్పష్టంగా చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ అరికెల నరసారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, అసలు సహకార సంఘాలలో మార్గదర్శక సూత్రాలు వున్నాయా ? ఈ రోజు మనం సహకార సంఘాలలో రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఆ విధంగా వచ్చిన డబ్బులను ఇష్టా రాజ్యంగా ఖర్చు చేస్తున్నారు. ఎవరినీ అడిగే ప్రసక్తి లేదు. అసలు మార్గదర్శక సూత్రాలు వున్నాయా లేదా అనేది ఎవరికీ చెప్పేది లేదు. నాబార్డు నుంచి వచ్చిన డబ్బులు కూడా ఒక పద్ధతి లేకుండా తమకు ఇష్టం వచ్చిన వారికి, తమకు కావలసిన మనుషులకు ఇచ్చుకుంటున్నారు తప్ప, అసలు ఎంత డబ్బు వచ్చింది, వున్న మెంబర్లలో ఎంత మందికి మాఫీ అయ్యాయి, ఎంత మంది వున్నారు, ఏ రేషియోలో ఇవ్వాలి

అనేది ఆలోచన లేకుండా ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. దానిపై మీరు తీసుకుంటున్న చర్యలేమిటి ? పిఏసిఎస్‌లలో ఇష్టం వచ్చినట్లుగా కార్యక్రమాలను చేస్తున్నారు. సహకార రంగం నాశనం అయిపోయిందని, సొసైటీలు సక్రమంగా పని చేయడం లేదని, ప్రతి ఒక్కరం చెబుతున్నాము. వాస్తవంగా సొసైటీలు నడిచే పరిస్థితి లేకపోయినప్పటికీ వాటిలో కొత్తగా ఉద్యోగులను తీసుకుంటున్నారు. దాని మీద మీరు తీసుకునే చర్యలు ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సిబ్బంది సమాన వేతనాలను గురించి అడగడం జరిగింది. పిఏసిఎస్‌లలో 10000 మంది సిబ్బంది నాబార్డు గైడ్‌లైన్స్ ప్రకారం వారు సొసైటీలలో సర్వీసులు కొనసాగించవచ్చు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం రాష్ట్రంతోపాటు యావత్ భారతదేశంలో మొత్తం రూ.72000 కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగింది. ప్రతి సొసైటీలో కోట్లాది రూపాయలు మాఫీ అయ్యాయి. ఆ విషయం మీకు తెలియంది కాదు. స్పెసిఫిక్‌గా ఏమైనా వుంటే చెప్పండి, ఎక్కడైనా అవకతవకలు జరిగితే తప్పకుండా వాటిపై చర్యలు తీసుకుంటాము.

శ్రీ అరికెల నరసారెడ్డి : నిజామాబాదు జిల్లాలో, నిజామాబాదు మండలంలో పిఏసిఎస్‌లలో రుణాల మాఫీవల్ల వచ్చిన ఫండ్స్‌ను కొందరు తమ ఇష్టారాజ్యంగా ఇచ్చేసుకుంటున్నారు. రేషియో ప్రకారం పంచాల్సి వుండగా ఆ విధంగా వారు చేయడం లేదు. కొందరికి ఇస్తున్నారు, కొందరికి ఇవ్వడం లేదు.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : దయచేసి ఆ లిస్టును పంపించండి, దానికి సంబంధించి సిఎం గారితో మాట్లాడతాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సర్, నేను అడిగిన ప్రశ్నలో నాబార్డు గైడ్‌లైన్స్ ఏమైనా ఫ్రేమ్ చేసారా అని అడిగాను. రెండోది డిటెయిల్స్ అడిగాను. డిటెయిల్స్ అడిగితే ఇచ్చిన దాంట్లో "Capacity to Pay" which will be decided by the norms that the PACs must be in profits and without accumulated losses continuously for (3) years, cost of management must be in the range of 40-50% and cost of staff must be in the range of 20-30% on the total income. అని క్లుప్తంగా రెండు ముక్కలు చెప్పారు. గైడ్‌లైన్స్ యథాతథంగా మాకు పంపించి వుంటే సబబుగా వుండేది. తరువాత పిటిషన్స్ కమిటీ ముందు ఇచ్చిన దాంట్లో ప్రభుత్వం Personal policy, compensation to staff, NABRAD Guidelines, interest rates on deposits, borrowing on investments, loans and policies.. మొత్తం అన్నింటిలో నాబార్డు గైడ్‌లైన్స్ ప్రకారం పోవాలని వుంది.

ఉ.10.20

ఇవన్నీకూడా నాబార్డ్ ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారంగా ఉన్నప్పుడు ఆ వివరాలు సభ ముందు ఉంచకుండా కేవలం చిన్న సమాధానం ఇచ్చారు. సభను పూర్తి సమాచారం పొందే హక్కు లేకుండా చేశారు. కాబట్టి తిరిగి దీని మీద సంపూర్ణమయిన నివేదిక పెట్టాలనీ, దానిని ఆ విధంగా చేస్తారా అని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: ఈ రోజుకానీ, రేపుకానీ నాబార్డు గైడ్‌లైన్స్ పంపించడం జరుగుతుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఇందాక అడిగిన దానిలో మంత్రిగారు సమాధానం చెప్పలేదు. మొత్తం నాబార్డ్ గైడ్‌లైన్స్ రాకముందే పిఏసిఎస్‌లలో ఉద్యోగాల్లో తీసుకున్నారు.ముఖ్యంగా మన పిటీషన్ కమిటి ముందు ప్రభుత్వం ఒక హామీ ఇచ్చింది. 10,000 మందిలో దాదాపు 6,000 మందిని తొలగించే ప్రయత్నం జరుగుతోంది. దానిని విరమించుకుంటారా లేదా, వారి ఉద్యోగ భద్రతకు హామీ హామీ ఇస్తారా, లేదా?

శ్రీ ఆర్. వెంకటరెడ్డిః 10,000 మంది సిబ్బందికి సమాన వేతనాలు నాబార్డ్ గైడ్‌లైన్స్ ప్రకారంగా ఇస్తాము. ఆ గైడ్‌లైన్స్ వారికి పంపిస్తాము.

MR. CHAIRMAN: Question No.32 (3172) is postponed.

<u>బహుళ ప్రయోజన వసతి గృహాలు</u>

ప్రశ్న నెంః 33 (3062)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి,

గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) సాంపఘిక సంక్షేమ శాఖ నియంత్రణ క్రింద నిర్వహిస్తున్నట్టి ఎస్‌సి,ఎస్‌టి,బిసి, ఇతర హాస్టళ్లను ఒక త్రాటి క్రిందకు తీసుకువచ్చి, బహుళ ప్రయోజక హాస్టళ్లుగా వాటిని నడపాలని ప్రభుత్వం భావిస్తున్నదా;
ఆ) అయితే, ఎప్పటిలోగా ఈ విషయాన్ని ఆచరణలోకి తీసుకురావడమవుతుంది?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్) :

అ) అవునండీ.
ఆ) మంజూరైన 120 ఏకీకృత సంక్షేమ హాస్టళ్ల కాంప్లెక్సులకుగాను 77 ఏకీకృత సంక్షేమ హస్టళ్ల కాంప్లెక్సుల పనులను ప్రారంభించడమయింది. వాటిలో 22 హాస్టళ్లు పూర్తయ్యాయి సదరు ఏకీకృత సంక్షేమ హాస్టళ్లను సత్వరమే నిర్వహించడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః 120 హాస్టల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాలని చెప్పారు. 126 హాస్టల్స్‌కి ఎన్ని నిధులు విడుదల చేశారు. ఇప్పటికి ఎంత ఖర్చు అయింది? 120లో, ఏ ఏ జిల్లాల్లో ఎన్నెన్ని అన్న వివరాలు కోరుతున్నాను. 22 పూర్తి అయ్యాయన్నారు. ఏ జిల్లాలో పూర్తి అయ్యాయి? ఎస్‌సి,ఎస్‌టి,బిసి విద్యార్థుల వరకే పరిమితమా? ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ఇందులో ప్రవేశానికి అర్హత ఉందా, ఉంటే ఎంత శాతం ఉంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః వెల్‌ఫేర్ స్కీమ్స్‌కి డబ్బు కేటాయించడం, వాటికి రిలీజు చేయకపోవడం జరుగుతున్న సందర్భంలో శాంక్షన్డ్ ఇంటిగ్రేటెడ్ వెల్‌ఫేర్ హాస్టల్స్ 120 అయితే, 77 ఇప్పుడు

ప్రారంభమయ్యాయి, 22 పూర్తి అయ్యాయి, ఇంకా 43 ప్రారంభించలేదు? దానికి గల కారణం డబ్బు లేదా, స్థలం ఇవ్వలేదా? ఏ కారణం వల్ల ప్రారంభించలేదు?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ స్థాపించాలనేది మన దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారి ఆలోచన. రాష్ట్రంలో 120 ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ హాస్టల్స్ ఒక్కో దానిలో 400 మంది విద్యార్థులు ఉండే విధంగా ఎస్.సి.,ఎస్.టి, బి.సి., విద్యార్థులకు ఒక మంచి కాన్సెప్ట్‌తో " to achieve the goal of the greater integration among the students from their basic education "అది వారి ఆలోచన. అందులో 120 హాస్టల్స్ లో 66 హాస్టల్స్ ఎస్.సి, 40 హాస్టల్స్ బి.సి, 14 హాస్టల్స్ ఎస్.టి., వారికి, మొత్తం 120, ఒక్కోక్కటి రూ. 1.68 కోట్లుకాగా, మొత్తం బడ్జట్ రూ.261 కోట్లు. అందులో 77 గ్రౌండ్ అయ్యాయి 55 పూర్తి అవుతున్నాయి. 22 ప్రారంభం కావాలి. మిగతావి పూర్తి చేయకపోవడానికి కారణాలు ఒక 10 హాస్టల్స్‌కి స్థలం దొరకకపోవడం, మిగతా 33లో 5 సార్లు టెండర్లు పిలిచిము. విడివిడిగా పిలిచాము. ప్యాకేజ్‌గా పిలిచాము. ఎవరూ రాలేదు. చీఫ్ ఇంజనీర్‌గారు ట్రెసెక్షనేషన్ ఇవ్వమని ఒక ప్రపోజల్ పంపించారు. టెండర్ పెట్టినా, ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. ఇప్పుడు మొదలుపెట్టినవి పూర్తి కావడానికి కొంత డబ్బు అవసరం ఉంది.మొదట హడ్కో లోన్స్ తీసుకోవడం జరిగింది రూ.160 కోట్లు రిలీజు చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారు మరల ఆదేశాలు ఇస్తూ, ఇంకా మనం మరొక 467 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌ని మళ్లీ తీసుకోమని చెప్పారు. మొత్తం 1271 హాస్టల్స్ ఇంటిగ్రేటెడ్ చేయమని, 467 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారు 1.2.2010 లోపల అవన్నీ పూర్తి చేసి మార్చి 1వరకూ అవి ప్రారంభించడానికి చర్యలు తీసుకోమనీ, దానికి రూ.1150 కోట్లు ఖర్చుకు గాను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సోర్స్ ఆఫ్ ఫండింగ్ ఐడెంటిఫై చేసి 2010-11, 2011-12 సంవత్సరం బడ్జట్‌కి ఈ రూ.1150 కోట్లు ప్రొవిజన్ చూపించమని గౌరవ ముఖ్యమంత్రిగారు 15 రోజుల క్రింద సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని మొత్తం అన్ని హాస్టల్స్ కంబైండ్ చేసి త్వరలోనే రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని అన్నారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: నేను అడిగిన దానికి సమాధానం రాలేదు అధ్యక్షా.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అయిపోయిన ఎస్సి హాస్టల్స్ 41, బి.సి 28, ఎస్.టి.8, మొత్తం 77 మొదలుపెట్టినవన్నీ కూడా కలిపి చెప్పాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన దానికి మంత్రిగారి నుండి సమాధానం రాలేదు. 120 హాస్టల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాలని చెప్పారు. 120 హాస్టల్స్‌కి ఎన్ని నిధులు విడుదల చేశారు. ఇప్పటికి ఎంత ఖర్చు అయింది? ఎంత మిగిలి ఉంది? 22 పూర్తి అయ్యాయన్నారు. ఏ జిల్లాలో పూర్తి అయ్యాయి? 77 ప్రారంభించామన్నారు. ఏ ఏ జిల్లాలో ప్రారంభించారు. ఎస్సి,ఎస్టి,బిసి విద్యార్థుల వరకే పరిమితమా? ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ఇందులో ప్రవేశానికి అర్హత ఉందా, ఉంటే ఎంత శాతం ఉంది? దానికి సమాధానం రాలేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : మొత్తం 77 హాస్టళ్లకు సంబంధించి సభ్యులకు లిస్ట్ పంపించమంటారా, లేక చదివి వినిపించమంటారా?

(అంతరాయం)

లిస్ట్ పంపిస్తాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, సంక్షేమ హాస్టల్స్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకూ పిల్లలను తీసుకుంటున్నారు. పదవ తరగతిని దృష్టిలో పెట్టుకొని విద్యా వాలెంటీర్లను నిర్ణయిస్తున్నారు. 6వ తరగతి వారికి విద్యా వాలెంటీర్లు ఎక్కువ అవసరమని ఎన్నో సార్లో ఈ సభలో చెప్పడం జరిగింది. విద్యా వాలెంటీర్లను పెంచే స్కీమ్ ఉన్నదా?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, హాస్టల్స్‌లో విద్యావాలెంటీర్ల నియామకం జరుగుతోంది. పాఠశాలల్లో విద్యా వాలెంటీర్లకు వారి విద్యార్హతల ప్రాతిపదిక మీద రెమ్యూనరెషన్ చెల్లించడం జరుగుతుంది. హస్టల్స్‌లో మాత్రం రెమ్యూనరేషన్ ఏ విధంగా పాఠశాలల్లో చెల్లిస్తారో, అదే ప్రాతిపదికపై చెల్లిస్తారా, లేదా?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: రెమ్యూనరేషన్ అంతా కూడా ఎస్ఎస్ఏ., చెల్లిస్తుంది. అదే ఇస్తున్నారు. తేడా లేదు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: హాస్టల్స్‌లో విద్యావాలెంటీర్లకు ఇవ్వడం లేదు. కన్‌సాలిడేట్ పే ఇస్తున్నారు తప్ప ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్ ప్రాతిపదిక మీద రెమ్యూనరేషన్ ఇవ్వడం లేదు. ఆల్‌రెడి ఈ మేరకు మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. తేడాను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: తేడా ఎంత ఉందో చూసి తప్పకుండా పరిశీలిస్తాము.

ఉ. 10.30

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, 6 వ తరగతి చదువుతున్న వారి కొరకు విద్యా వాలంటీర్లను నియమిస్తున్నారా అని నేను అడిగిన ప్రశ్నకు మంత్రి గారి దగ్గర నుండి స్పష్టమైన సమాధానం రాలేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, 8 వతరగతి నుండి మాత్రమే విద్యా వాలంటీర్లను ఇస్తున్నాం. Keeping in view of the standard, రామయ్య గారు అడిగిన దానికి తప్పకుండా పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, 6 వతరగతి పిల్లలకు విద్యా వాలంటీర్ల అవసరము ఎక్కువ ఉందని ఇంతకు ముందే మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ప్రస్తుతం 8, 9, 10 తరగతుల వారికి మాత్రమే విద్యా వాలంటీర్లను ఇస్తున్నాం. సభ్యులు రామయ్య గారు అడిగిన దానిని తప్పకుండా పరిశీలిస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) : కొన్ని జిల్లాలలో హాస్టల్ బిల్డింగులు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కంప్లీట్ అయిపోయినా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా వచ్చినా కూడా కంట్రాక్టర్లు ప్రభుత్వానికి అప్పగించడం లేదని నా దృష్టికి వచ్చింది. వరంగల్ జిల్లాలోని నడికొండ గ్రామంలో హాస్టల్ బిల్డింగు నిర్మాణం పూర్తయి ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వానికి అప్పుచెప్పవలసి ఉన్నా ఎందుకు అప్పగించడం లేదని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

(గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నకు మంత్రి నుండి సమాధానం రాలేదు.)

శ్రీ వై. శివరామి రెడ్డి : అధ్యక్షా ......................................

MR.CHAIRMAN: Mr. Sivarami Reddy you want to ask one question. First of all you go to your seat and ask your question.

శ్రీ వై. శివరామి రెడ్డి : అధ్యక్షా, 34, 38, 40 ప్రశ్నలను వాయిదా వేశారా అని అడిగితే ఇప్పటికే వాయిదా వేశామని చెప్పారు.

MR.CHAIRMAN: You have to find out from the Office. You have to observe the rules. You have gone out of way. సభలో ముందుగా రూల్స్‌ను చైర్మన్, విప్ ఇద్దరు పాటించాలి. ఇద్దరం పాటిస్తే మిగతా అందరూ పాటించినట్లే.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, శివరామి రెడ్డి గారు రూల్సును పాటించలేదు కాబట్టి ఆయన చేత అపాలజీ చెప్పించాలి.

మిస్టర్ చైర్మన్ : (దానం నాగేందర్ ను ఉద్దేశించి) ప్రతి దానికి అపాలజీ అంటారు. ఈ పదం మీ నోట్లోనే ఉందనిపిస్తుంది.

(సభలో నవ్వులు)

Question No.34 is postponed. Now, I am going to Question No.35.

## అసంఘటిత కార్మికుల సంక్షేమం

ప్రశ్న నెం. 35 (3041)

శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ ఎం.వి.ఎస్. శర్మ :

గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలోని అసంఘటిత కార్మికుల రంగం వారీ వివరాలను తెలియచేయండి;

ఆ) 2009-10 బడ్జెటులో వారి సంక్షేమం కోసం కేటాయించిన మొత్తం ఎంత;

ఇ) అట్టి కార్మికులకు పింఛను పథకాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఈ) అయితే, వాటి వివరాలను తెలియచేయండి?

సహకార, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ ఆర్. వెంకటరెడ్డి) ః

అ) 2001, జనాభా లెక్కల ప్రకారం అసంఘటిత కార్మికుల రంగం వారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| రంగం | మొత్తం కార్మికులు |
|---|---|
| వ్యవసాయ కార్మికులు | 1,38,32,152 |
| గృహ సంబంధిత పరిశ్రమ | 16,42,105 |
| గృహ సంబంధిత పరిశ్రమలు కానివి | 1,15,60,068 |
| మొత్తం | 2,70,34,325 |

ఆ) కార్మిక శాఖకు ఏ విధమైన నిధులను కేటాయించడం జరుగలేదు. అయినప్పటికీ, సంబంధిత అసంఘటిత కార్మికులు కోసం పథకాలను అమలు చేయడానికి వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, జౌళి, చేనేత వంటి సంబంధిత శాఖలకు సాధారణ బడ్జెటును కేటాయించడం జరిగింది.

ఇ) అవునండి. "2008, అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం" లోని 1వ అనుసూచి క్రింద ఇందిరా గాంధీ జాతీయ వృద్ధాప్య పింఛను పథకాన్ని పార్లమెంటులో పాస్ చేయడం జరిగింది.

ఈ) 2009-10 సంవత్సరంలో రూ.1,865 కోట్ల ఆర్థిక వ్యయంతో అట్టి పింఛనుల కోసం అర్హత గల అసంఘటిత కార్మికులను చేర్చుతూ 71,52,758 లబ్ధిదారులకు వర్తింపు చేస్తూ, గ్రామీణాభివృద్ధి శాఖ, వృద్ధులైన నేతకారులు, వికలాంగ, వితంతు, అభయహస్తం పింఛను పథకాలను ఇప్పటివరకు అమలుచేస్తున్నది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా లోపభూయిష్టంగా ఉంది. అసంఘటిత కార్మికుల సంఖ్య రెండు కోట్ల డెభై లక్షల ముప్పది నాలుగు వేల మూడు వందల ఇరువది ఐదుకు బదులు రెండు లక్షల 34 వేలు అని మంత్రిగారు తప్పుగా చెపుతున్నారు. మంత్రి గారు సంఖ్యను కూడా అధ్యయనం చేయకుండా సభకు వస్తే ఎంత అన్యాయం?

శ్రీ ఆర్. వెంకటరెడ్డి ః అధ్యక్షా, నేను చెప్పింది కరెక్టే. సభ్యులకు కావాలంటే లెక్కలు మొత్తం పంపిస్తాను. రెండు కోట్ల డెభై లక్షల ముప్పది నాలుగు వేల మూడు వందల ఇరవై ఐదు అని చెప్పాను. దానితోపాటు, పార్లమెంటులో తీసుకువచ్చిన చట్టం ప్రకారం గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామంలో దాదాపు

500, 600 జాబ్ కార్డులు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు చెందిన గ్రామంలో కూడా ఈ జాబ్ కార్డులు ఇవ్వడం జరిగింది.

MR. CHAIRMAN: Mr.Seetharamulu garu, reply is in your hands. మీకు ఇచ్చిన ఆన్సర్‌లో 2,70,34,325 అని ఉంది కదా!

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అసంఘటిత కార్మికుల రంగం గురించి అడిగితే, మూడు రంగాలకు చెందిన కార్మికుల గురించి గుండు గుత్తగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులు కోట్ల మంది ఉన్నా వారికి ఎటువంటి భద్రత లేదు. ప్రభుత్వ చట్టాలను కూడా అమలు చేయడం లేదు కాబట్టి ఇప్పటికైనా ఒక హౌస్ కమిటీని వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హౌస్ కమిటీ వేయడం ద్వారా రాష్ట్రంలో అసంఘటిత కార్మికులు ఏ రంగంలో ఎంతమంది ఉన్నారు అనే నిర్దిష్టమైన అంచనాకు రావడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. రెండవది, రాష్ట్రంలో బిల్డింగు పనివారు, హమాలీలు, తోపుడు బళ్ల వాళ్లు, ఆటో డ్రైవర్లు మొదలైన వారు లక్షలాది మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవోలు అమలు కావడం లేదు. కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదు. కనీస వేతనాలు రెండు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేయవలసి ఉన్నా ఆ విధంగా చేయడం లేదు. రెవ్యూ చేసి ఎన్ని సంవత్సరాలు అయింది? ఇప్పటికైనా రెవ్యూ చేసి అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను. మరొక ముఖ్యమైన విషయం, 2009-10 బడ్జెట్‌లో అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన మొత్తం ఎంత అని అడిగిన దానికి కార్మిక శాఖకు ఏ విధమైన నిధులను కేటాయించడం జరగలేదని మంత్రి గారి సమాధానం ఉంది. ఇది ఎంత అన్యాయం? రెండు కోట్ల డెభై లక్షల మంది ఉన్న అసంఘటిత కార్మికులు ఉన్న కార్మిక శాఖకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అన్యాయం. జిల్లాలో కార్మిక శాఖ ఆఫీసుకు వెళితే అక్కడ బోర్డు తప్ప ఏమి లేదు. జిల్లా అధికారికి టెలిఫోన్ కట్ అయితే, పట్టించుకునే నాధుడు లేడు. అదేమంటే, మా దగ్గర డబ్బులు లేవని అంటున్నారు. ఈ రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోల అమలు విషయాన్ని సంస్థల దగ్గరకు వెళ్లి పరిశీలించడానికి కూడా వారి దగ్గర ఎటువంటి వాహనం లేదు. వాహనం లేకపోతే ఎలా వెళ్లి విచారణ చేయాలని జిల్లా అధికారులు అంటున్నారు. కోట్ల మంది ఆధారపడుతున్నటువంటి కార్మిక శాఖకు ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడానికి కారణం ఏమిటి? దీని మీద ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఈ రంగం మీద ప్రభుత్వ స్పందన సరిగా లేకపోవడం వల్ల కోట్ల మంది కార్మికులు ఆవేదనతో అలమటిస్తున్నారు కాబట్టి దీని మీద సీరియస్‌గా మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ జల్లీ విల్సన్ (అసెంబ్లీ) : అధ్యక్షా, వ్యవసాయ కార్మికులు 1,38,32,152 అని మంత్రిగారు అన్నారు. ఇది చాలా పెద్ద సంఖ్య. వీరి యొక్క సంక్షేమానికి మన రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చట్టం చేసింది. దీనిని అమలు చేయుటకు ప్రభుతం కార్మికశాఖకు సరైన గైడెన్స్ ఇచ్చిందా, లేదా? అందుకు తగిన నిధులను ప్రభుత్వం ఇచ్చిందా లేదా? అనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. మరొక విషయమేమిటంటే కేంద్రప్రభుత్వం అసంఘటిత కార్మికులకు చట్టం చేసింది. దానివల్ల కొన్ని ప్రయోజనాలు మాత్రమే ఒనగూరుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంలో కూడా ఇటువంటి బీమా సౌకర్యం, ప్రావిడెంట్‌ఫండ్ సౌకర్యాలను కార్మికులకు వర్తింపచేసే ఆలోచన ఉన్నదా, తెలుపవలసిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, కనీస వేతన సమీక్షను ఎప్పటికప్పుడు చేపడుతున్నాము. అదే విధంగా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల కొరకు ఒక బోర్డు ఏర్పాటు చేయాలనే తలంపు ప్రభుత్వానికి ఉన్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేకించి కన్‌స్ట్రక్షన్ లేబర్ కొరకు వెల్ఫేర్ బోర్డులో 27 లక్షల మంది కార్మికులను చేర్పించాలని అగస్టు 15వ తేదీన కీ.శే. డా. వై.యస్. రాజశేఖరరెడ్డిగారిచే మొదలు పెట్టడం జరిగింది. ఆ విధంగా రాష్ట్రంలో 27 లక్షలమంది కార్మికులను చేర్పించి వారి వద్దనుండి కేవలం రూ. 12లు మాత్రమే తీసుకొని, కన్‌స్ట్రక్టివ్ లేబర్ వద్ద మాత్రం కేవలం ఒక రూపాయి మాత్రమే సెస్ తీసుకొని, ఇప్పటివరకు దాదాపు మూడువందల కోట్ల రూపాయలు వెల్ఫేర్ బోర్డుకు ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఎవరైనా కార్మికుడు చనిపోయినట్లైతే రెండు లక్షల రూపాయలను, యాక్సిడెంట్‌లో చనిపోతే యాభైవేల రూపాయలు, మెటర్నటీ బెనిఫిట్ కింద రెండు కాన్పుల వరకు అయిదువేల రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ అటువంటి కార్మికులకు ఆరోగ్య శ్రీ వర్తించకపోయినా, ఇళ్లు రాకపోయినా, పెన్షన్లు రాకపోయినా, వాళ్లకు లేబర్ వెల్ఫేర్ బోర్డు నుండి ఇవ్వడం జరుగుతుంది. దాంతోపాటు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఒక చట్టం తీసుకువచ్చింది. వ్యవసాయ కార్మికులకు గ్రామాలలో జాబ్ కార్డులు ఇచ్చి ఎప్పుడు కోరితే అప్పుడు పని కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇవే గాక, ఆయా గ్రామాలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ : మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో గృహ సంబంధిత పరిశ్రమ కాకుండా మిగిలిన రంగాలలో 1,15,60,068మంది కార్మికులు ఉన్నారని అన్నారు. వీరు భవన నిర్మాణం, ఆటో, బీడీ వివిధ రంగాలవారు ఉన్నారు. వారికొరకు ప్రభుత్వం జారీ చేసిన కనీస వేతనాల చట్టాల అమలును సమీక్ష చేశారా? ఎప్పుడు చేశారు? వాటి నివేదిక ఏదైనా ఇవ్వగలరా? రెండవది – ప్రావిడెంట్ ఫండ్ అనేది కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులందరికీ వర్తిస్తుంది కానీ దానిని యజమానులు ఎవరూ అమలు చెయ్యడం లేదు, కొంతమంది కార్మికుల దగ్గర నుండి డబ్బులు తీసుకొని ప్రావిడెంట్‌ఫండ్‌కు కట్టకుండా స్వాహా చేస్తున్నట్లు అనేక కంప్లైంట్స్ కార్మిక శాఖకు అందించడం జరిగింది. ఇప్పటివరకు అటువంటి కంప్లైంట్స్ ఎన్ని వచ్చాయి? ఎన్నిటి మీద చర్యలు తీసుకున్నారు? ఎంత మంది యజమానులను శిక్షించడం జరిగింది? మూడవ ప్రశ్న – అసంఘటిత కార్మికులు ఎక్కడో లేరు – మన శాసన సభ, శాసన పరిషత్‌లలో అసంఘటిత కార్మికులు పనిచేస్తున్నారు. ప్రపంచంలో వేరే వెతుక్కోనక్కరలేదు, ఇక్కడే ఉన్నారు. వారికి కనీస వేతనాలు, పిఎఫ్‌లు అమలు చెయ్యడం లేదు, వారికి సెలవులు ఇవ్వడం లేదు. మనం ప్రజల సంక్షేమం గురించి మాట్లాడుతున్నాము, మన దగ్గర పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు టైం స్కేలు, సెలవులు ఇచ్చే విషయంపై కార్మిక శాఖ చర్య తీసుకుంటుందా? ఆఖరు సప్లిమెంటరీ – ఉప్పల్‌లోని యూని లీవర్ ఫుడ్ ఇండస్ట్రీస్ లో కనీస వేతనాలు అమలు జరగడం లేదు. పురుషులకు రూ.80లు స్త్రీలకు రూ.60లు ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఉండాలి గానీ బహుళజాతి సంస్థ అయిన వారు కూడా వీటిని అమలు జరపడం లేదు. ప్రియా పచ్చళ్లను మనందరం రుచి చూసి ఉంటాము రోజుకు 12 గంటలు పని చేయించుకుంటున్నారు గానీ వాళ్లకు కనీస వేతనాలు అమలు జరపకుండా కేవలం వంద రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అంగన్‌వాడీ, గ్రామ సేవకులు, మధ్యాహ్న భోజన పథకం ఇవన్నీ ప్రభుత్వం నడిపే స్కీములు. ఇందులో పనిచేసే ఉద్యోగులకు కూడా కనీస వేతనాలను అమలు జరపడం లేదు. మునిసిపాలిటీలలో, ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నటువంటి ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకైనా కనీస వేతనాలను అమలు జరిపే చర్యలు, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించేటువంటి చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, గత సంవత్సరం కార్మిక సంఘాలు ప్రతి జిల్లాను క్షుణ్ణంగా సర్వే చేసి, ఆ నివేదికను పుస్తక రూపంలో ప్రచురించాయి. తమరు అనుమతిస్తే ఈ పుస్తకాన్ని కార్మిక సంక్షేమానికి ఉపయోగించుకుని, తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ మంత్రిగారికి పంపిస్తాను.

(సదరు పుస్తకాన్ని గౌ. మంత్రిగారికి పంపించడమైనది)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో కనీస వేతనాల సవరణను రెండేళ్లకొకసారి చేస్తున్నామని చెప్పారు. కనీస వేతనాలు అన్‌స్కిల్డ్ లేబర్‌కు రూ.111లు ఇవ్వాలని 2006లో నిర్ణయించింది వాస్తవమేనా? రెండేళ్లకొకసారి రెవ్యూ చేసి పెంచాలి కదా? అలా అనుకుంటే రూ. 111లు నుండి ఇప్పటివరకు ఎంత పెంచారు? పెంచిన వివరాలు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. పెంచకపోతే ఎప్పటిలోగా పెంచుతారో చెప్పవలసింది. రెండవ విషయం – రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు నెల నెలా జీతాలు రావడం లేదు. కనీసం వాటినైనా ఇస్తారా? ఎప్పటినుండి అమలు చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ రంగంలోని అసంఘటిత కార్మికుల కొరకు మినిమమ్ వేజెస్ యాక్టును అమలు జరుపుతున్నాము. కొన్ని ఇండస్ట్రీలలో ఇటువంటి సమస్య ఎదురయినప్పుడు ఆయా సంస్థల యాజమాన్యాలతో పాటు కార్మికులతో కూడా కలిసి మాట్లాడి కొన్ని విషయాలను సెటిల్ చేయడం జరిగింది. ఇంకా ఏమైనా సమస్యలను గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : రెండేళ్లకొకసారి కనీస వేతన సవరణ చట్టాన్ని ఎందుకు అమలు చెయ్యడం లేదు? అసలు నిర్ణయించారా? లేదా? నిర్ణయించినది అమలు చెయ్యకపోతే దానిపై తగు చర్యలు తీసుకోవాలని మేము మంత్రిగారిని కోరుతున్నాము.

డా. కె. నాగే శ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, అసలు హైదరాబాదు నగరలోనే సుమారు ఇరవైవేలమంది కాంట్రాక్ట్ వర్కర్స్‌గా పని చేస్తున్నారు. శాసన సభ, శాసన మండలిలోనేకాదు, ఓల్డ్ ఎమ్ఎల్ఏ క్వార్టర్స్‌లో కార్పెంటర్లుగా పనిచేస్తున్నవారు, ఇతర సర్వీసులలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు చాలామంది మానివేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఇటువంటి వారు 6,7 లక్షల మంది ఉన్నారు. ఇది ఒక సమాంతర వ్యవస్థలాగా తయారయింది. జూనియర్ కాలేజీలలో పర్మనెంట్ లెక్చరర్లకన్నా కాంట్రాక్ట్ లెక్చరర్లు ఎక్కువ మంది ఉన్నారు. అంతర్జాతీయ ప్రసిద్ధి గాంచిన Dr. MRCHRD Institute లో క్లీనింగ్ చేసేవారికి కనీస వేతనాలు లేవు. ముందు ప్రభుత్వ సంస్థలనుండి మొదలు పెట్టండి. వీరందరి సంక్షేమానికి ఒక సమగ్ర విధానాన్ని అమలు చేస్తారా అని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

ఉ. 10.50

శ్రీ ఆర్. వెంకట రెడ్డి :– అధ్యక్షా, కొంతమంది కార్మికులు వేరే రాష్ట్రాల నుంచి సిటీలోకి వచ్చి సెటిలయ్యారు. వీరికి ఒక అడ్రస్ అనేది లేదు. కరెక్టు అడ్రస్ ఉన్న కార్మికుల అడ్డాల వద్దకు అధికారులు వెళ్ళి

వారి వివరాలు రిజిష్టరు చేసే కార్యక్రమాలు చేపట్టారు. ఆ విధంగా రిజిష్టరు కానటువంటి కార్మికుల వివరాలను మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా కార్మికుల సంక్షేమం కొరకు ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ :- అధ్యక్షా, నేను స్పష్టంగా మూడు విషయాల గురించి మంత్రిగారిని అడిగాను. మొదటిది పి.ఎఫ్ గురించి అడిగాను, మంత్రిగారు ఏమి సమాధానం చెప్పలేదు. రెండవది శాసన సభ, శాసన మండలిలో ఉన్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తారా? మూడవది - ప్రియా పచ్చళ్ళ కంపెనీ గురించి, యూని లీవర్ కంపెనీ గురించి చెప్పాను. వాటిమీద సదరు మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి :- అధ్యక్షా, సభ్యులు చెప్పినటువంటి విషయాలను స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితే ఆయా సమస్యలపై తగు చర్యలు తీసుకుంటాము. కమీషనర్ గారు ఇక్కడే ఉన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్‌కు సంబంధించిన కార్మికుల కనీస వేతనాలకు సంబంధించి ఈ రోజే వారందరినీ పిలిపించి మాట్లాడతాము.

MR.CHAIRMAN: Question No. 36 is postponed at the request of the Member. Now, Question No.37.

## విష వ్యాధుల నియంత్రణ

ప్రశ్న నెం. 37(3140)

సర్వశ్రీ / శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లీ), జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్), ఎం.వి.ఎస్. శర్మ;

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేశ్తారా ;

(అ) రాష్ట్రంలోని ప్రజలు వైరల్ జ్వరాలు, మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ మొదలైన వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారనే విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, వాటి కారణంగా సంభవించిన మరణాల సంఖ్య ఎంత ;

(ఇ) వైరస్ వ్యాధులకు కారణమయ్యే దోమలు, పందుల పెరుగుదలను నియంత్రించడంలో స్థానిక సంస్థలు విఫలమయ్యాయన్న మాట కూడా వాస్తవమేనా ;

(ఈ)అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్, ఆరోగ్య సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్)

(అ) అవునండీ. 2008-09 సంవత్సరంలో మలేరియా కేసులలో పెరుగుదల లేదు. కాని చికున్‌గున్యా, డెంగ్యూ కేసులు పెరిగాయి. స్వైన్‌ఫ్లూ, (హెచ్ 1 ఎన్1 ఇన్‌ఫ్లుఎంజా.ఎ) అనే వ్యాధి కొత్తగా ఆవిర్భవించి త్వరగా వ్యాపిస్తున్నది. ఈ వ్యాధి అంతర్జాతీయ ప్రయాణీకుల

ద్వారా భారతదేశంలో వ్యాప్తి చెందిందని మొదట్లో అనుమానించడం జరిగింది. (ప్రస్తుతం ఇది తగ్గుదలలో వుంది).

(ఆ) 2009 సంవత్సరంలో (30-11-2009) మలేరియా కారణంగా 3 మరణాలు, డెంగ్యూ కారణంగా 11 మరణాలు సంభవించాయి. 1-12-2009 నాటికి హెచ్1, ఎన్1, ఇన్ఫ్లుఎంజా.ఎ కారణంగా 50 మరణాలు సంభవించాయి.

(ఇ) లేదండీ. ఆరోగ్య శాఖ సమన్వయంతో సంబంధిత స్థానిక సంస్థలు దోమల నియంత్రణ చర్యలు చేపట్టాయి. స్వైన్‌ఫ్లూ వ్యాధి ఒక మనిషి నుండి వేరొక మనిషికి వ్యాపిస్తుంది. అయినప్పటికీ ప్రజలను చైతన్యవంతులను చేసే చర్యలను మెరుగు పరచడానికి తోడు వైరల్ జ్వరాలు ఉత్పన్నమయిన ప్రదేశాలలో పందులను దూరంగా వుంచే చర్యలను కూడా చేపట్టడం జరుగుతున్నది.

(ఈ) మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమకాటు ద్వారా సంభవించే వ్యాధులను నివారించి నియంత్రించడం కోసం ఆరోగ్య శాఖ అన్ని నివారణ / నియంత్రణ చర్యలను చేపడుతున్నది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు :- అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రధానంగా అవుట్‌స్కర్ట్స్‌లోని కాలనీలలో, స్లమ్ ఏరియాలలో చికున్‌గున్యా, డెంగ్యూ ఫీవర్లు ఎక్కువగా ఉన్నాయి. మున్సిపాలిటీ వాళ్ళు సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల, ముఖ్యంగా పేదవారికి డెంగ్యూ వ్యాధి వచ్చినప్పుడు రక్తంలో లెట్స్ ప్లేట్ కౌంట్స్ తగ్గిపోయి, రక్తం కోసం స్పెసిఫైడ్ ఆసుపత్రులకు వెళ్ళడం జరుగుతోంది. అయితే వివిధ ఆసుపత్రులనుంచి రక్తం తీసుకుని వచ్చేసరికే పేషెంట్ విపరీతంగా బాధపడి, చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. హైదరాబాదులో ఇలాంటి కేసులు ఏమైనా మంత్రిగారి దృష్టికి వచ్చాయా? వస్తే ప్రధానంగా డెంగ్యూ వ్యాధికి ఎంతమంది గురయ్యారు? ఎంతమంది చనిపోయారు? నేను కూకట్‌పల్లిలో ఉంటున్నాను. మా ఇంటి ఎదురుగా ఒక పార్కు ఉంది. కనీసం అక్కడ దోమల మందు చల్లమని నేను మున్సిపాలిటీ వాళ్ళని చాలా సార్లు రిక్వెస్టు చేశాను, కానీ వారు చల్లలేదు. ప్రసిద్ధిగాంచిన కూకట్‌పల్లిలోని ఒక కాలనీలో ఎం.ఎల్.సి. ఉండే ఇంటిదగ్గరే రిక్వెస్ట్ చేసినా ప్రయోజనం లేకపోతే, బస్తీలలోని ప్రజల పరిస్థితి ఏమిటి? మురికి కాల్వల ప్రక్కన గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజల ఆరోగ్యాన్ని చూడవలసిన బాధ్యత ఈ శాఖ మీద ఉంది. వీరికి అందిస్తున్న పారిశుధ్య విధానం ఏమిటో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ :- అధ్యక్షా, మలేరియా వ్యాధికి సంబంధించి...

(ఈ దశలో కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య, శ్రీ బొమ్మిడి నారాయణ రావు, డా. మసాల పద్మజ, శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి, శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి, శ్రీ షేక్ హుస్సేన్, శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి, శ్రీ వాసిరెడ్డి వరద రామారావు, శ్రీ బి. చెంగల్ రాయుడు, డా. రాయపాటి శ్రీనివాస్, శ్రీమతి మజ్జి శారద గార్లు "సమైక్య ఆంధ్ర వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ సభలోకి ప్రవేశించి వెల్‌ను చుట్టుముట్టి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) :– ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా కూడా స్పాంటేనియస్‌గా...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :– (శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిని ఉద్దేశించి) ఉండండి... మీరే స్పీకరా...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) :– నేను స్పీకర్‌ని కాదు...

మిస్టర్ ఛైర్మన్ :– మీరందరూ గౌరవ సభ్యులు. మీరందరూ సీట్లలోకి వెళ్లి కూర్చుంటే బాగుంటుంది. మీరందరూ ఇంతకుముందే సభకు వచ్చారు, వెళ్ళిపోయారు. మిగిలిన సభ్యులతో క్వశ్చన్ అవర్ జరుగుతోంది. మీరు మధ్యలో వచ్చారు...

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ :– అందరూ దయచేసి వినండి. మీ వెనక పొంగులేటి సుధాకర్ రెడ్డి ఉన్నారు. ఆయన ఎం.ఎల్.సి. ఆయన కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ. ఇక్కడ అన్ని పార్టీల వాళ్ళు అంటే కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం, అన్ని పార్టీల వారు ఉన్నారు. మీరందరూ గౌరవ సభ్యులే. మీలో కొంతమంది రాజీనామాలు ఇచ్చిన వాళ్లు కూడా ఉన్నారు. ఇవన్నీ ఉన్నాయి.

(అంతరాయం కొనసాగింపు)

నిన్న ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు... నిన్న ఒక ప్రకటన వచ్చింది. దానిమీద అన్ని రాజకీయ పార్టీల వారు పార్లమెంటులో కానీ, శాసన సభ, మండలిలో కానీ, అడిగిన తరువాత ఎవరూ కూడా ఈ విధంగా పెట్టమని ఎవరూ చెప్పలేదు. దానికి ఆలోచన చేసి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఆయన పత్రికలవారితోనూ, మిగతా వారితోనూ మాట్లాడి చేస్తామని చెప్పారు. నేను పేపర్లో చదివాను, ఛానల్స్‌లో కూడా వచ్చింది. మీరు చెప్పిన విధంగా ఆలోచన చేసిన తరువాత ఒక వాక్యం చెప్పడం జరిగింది. ఆ వాక్యంతో ఏం చెయ్యాలో ఫర్‌దర్‌గా ఆలోచిస్తాము కదా.

ఉ. 11.00

మిస్టర్ ఛైర్మన్ : అంత తొందర లేకుండా మనం సభను సజావుగా జరుపుకుందాము.

(అంతరాయం కొనసాగింపు)

నాదేమీ లేదు. వాళ్లు చేసింది yes or no అని గాని నేను చెప్పడం లేదు. కానీ ఒకటి.. కనీసం.. ఆ ఒక్క సెంటెన్స్ ద్వారా మనుషుల్లో వుండేదంతా వచ్చిందండీ. తెలిసింది కదా. ఇప్పుడైతే తెలిసింది కదా. రాధాకృష్ణయ్య గారూ.. అయ్యా ఒక్క నిమిషం. ఇప్పుడైతే ఎవరెవరి భావన ఏముంది, ఎవరెవరి మనస్సుల్లో ఏముందనేది తెలిసింది కదా!

(కాంగ్రెస్, తెలుగుదేశం మరియు టిఆర్ఎస్ పార్టీల గౌ. సభ్యుల నుంచి తిరిగి అంతరాయం కొనసాగింపు)

రాధా కృష్ణయ్య గారూ.. ఆమోస్ గారూ... yes or no చెప్పనేలేదు.

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ బొమ్మిడి నారాయణరావు, శ్రీ షేక్ హుస్సేన్, శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య, శ్రీ కె. యాదవరెడ్డి, శ్రీ కె.ఆర్. ఆమోస్, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ బి. మోహన్‌రెడ్డి, శ్రీ ఎం. వెంకట శివారెడ్డి, శ్రీమతి సి.హెచ్. గంగాభవాని, శ్రీ కె. దిలీప్ కుమార్, శ్రీ నారదాసు లక్ష్మణరావు, శ్రీ వి. భూపాల్‌రెడ్డి, శ్రీ ఆర్. పద్మరాజులు వెల్ వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

యాదవరెడ్డి గారూ.. ప్లీజ్.. ప్లీజ్.. నా రిక్వెస్టు అందరికీ.. భాను ప్రసాద్ గారూ...

(తిరిగి కొందరు కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీలకు చెందిన గౌ. సభ్యులు 'సమైక్యాంధ్ర ' అని నినాదాలు చేయగా, తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన గౌ. సభ్యులు కొందరు 'జై తెలంగాణా ' అంటూ నినాదాలు చేస్తూ తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR. CHAIRMAN : Now, the House is adjourned for 20 minutes.

(The House then adjourned for 20 minutes at 11.01 am)

ఉ.11.40

(విరామనతరం సభ తిరిగి ఉ.11.48 గంటలకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో..

మిస్టర్ ఛైర్మన్ : రాధాకృష్ణయ్యగారూ.. దయచేసి కూర్చోండి.

(INTERRUPTIONS)

శ్రీ ఆకేపాటి చెంగల్ రెడ్డి గారిది ఒక సంతాప తీర్మానం ఉంది. ఆయన కౌన్సిల్లో సీనియర్ మెంబర్‌గా ఉండేవారు. శ్రీ ఆకేపాటి చెంగల్ రెడ్డి గారు ఈ హౌస్‌లో సీనియర్ సభ్యులుగా ఉన్నటువంటి వారు.

<u>సంతాప ప్రతిపాదన</u>

MR. CHAIRMAN: “This House places on record its deep sense of sorrow at the demise of Sri A. Chengal Reddy, former Member of Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family.”

Sri A. Chengal Reddy was born on 1-7-1924 at Nagavaram village, Rajampet Taluq, Kadapa District. During 1966-78 he was elected two times as a Member in the Andhra Pradesh Legislative Council from Kadapa District Local Authorities Constituency.

He was Sarpanch of Rajampet during 1987-92. He was Chairman, Tirumala Tirupati Devasthanams Board of Trustees during 1992-95. He served as Member, Public Accounts Committee. He served as Chairman, Social Welfare Committee. He served as Chairman, Electricity Development Authority for Rayalaseema Region. He had very special interest in rural upliftment. He rendered enormous service for the development of the District.

He expired on 15th September, 2009 at the age of 84 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed soul.

(The House then observed two minutes silence nem con)

MR. CHAIRMAN: All the Papers are deemed to have been laid on the Table of the House and the Paper to be placed on the Table of the House. The remaining questions are deemed to have been answered.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy in each of the following, as required under Rule 329 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh legislative Council.

(i) The Constitution (One hundred and ninth amendment) Bill, 2009 as introduced in Rajya Sabha.

(ii) Debates of Rajya Sabha

(iii) Debates of Lok Sabha

(iv) The Constitution (One hundred and ninth amendment) Bill, 2009 as passed by the Houses of Parliament.

<u>సభా సమక్షంలో పెట్టిన నివేదిక</u>

1. A copy of the 9th Pay Revision Commission Report.

**<u>COLLECTION OF JAN FARMERS IN MARKET YARDS</u>**

L.C.Q. No.38 (3102)

S/SRI GUNDUMALA THIPPE SWAMY, KANDULA LAKSHMI DURGESH PRASAD (ASSEMBLY)

Will the Minister for Marketing be pleased to state:

a) The details of amount of tax being collected from the farmers producing Tamarind, Chillies and Cotton in Market Yards in the State;
b) Whether it has been brought to the notice that with the involvement of middlemen, excess amounts is being collected unauthorisedly than the tax fixed therefore; and
c) If so, the measures being taken to put an end to such tendencies and safeguard the interests of the farmers?

MINISTER FOR MARKETING & WAREHOUSING (SRI DAMODAR RAJA NARASIMHA):

a) No, sir.
b) No, sir.
c) Does not arise.

**DROUGHT RELIEF MEASURES IN THE STATE**

L.C.Q. No.39 (3139)

S/SRI DADI VEERABHADRA RAO (VISAKHAPATNAM), MUNDLA VENKATA SIVA REDDY (KHAMMAN), POTLA NAGESWAR RAO (KADDAPA, ANANTHAPUR, KURNOOL):

Will the Minister for Revenue, Relief and Rehabilitation be pleased to state?

a) Whether it is a fact that the Union Government has extended financial assistance recently towards drought relief in the State;
b) If so, the estimated crop loss and other losses together with the relief measures taken thereon to the farmers; and
c) Whether the Government is contemplating to waive the loans and sanction fresh loans?

MINISTER FOR REVENUE, RELIEF & REHABILITATION (SRI DHARMANA PRASADA RAO):

a) No, sir.
b) The state Government declared 1068 mandals in 22 districts as drought affected the State during Kharif-2009. The estimated crop and other losses is Rs.3,350.56 crores in 981 mandals. In respect of balance 87 mandals the enumeration report is awaited. The State Government so far released an amount of Rs.492.65 crores towards input subsidy to Agriculture and Horticulture Departments. Further, Rs.40.00 crores has been released towards seed subsidy to farmers under Agriculture and Horticulture. Rs.40.62 crores has been released towards drinking water and Rs.3.50 crores has been released for fodder seed supply to Animal Husbandry Department. Totally, an amount of Rs.576.77 crores is released towards drought mitigation measures in the State.
c) No, sir. However, State Level Bankers' Committee has advised the Banks in the State to reschedule existing loans and sanction fresh loans in the areas declared drought affected as per Reserve Bank of India guidelines.

L.C.Q. No. 40 (3311)

SRI SHAIK HUSSAIN (NOMINATED):

Will the Minister for Revenue, Relief, Rehabilitation, ULC be pleased to state:

a) Whether it is a fact that the lands are being allotted to various Non-Governmental Organisations (NGOs) and Educational Societies in the State in general and Kadapa District in particular; and
b) If so, the details thereof?

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION & U.L.C. (SRI DHARAMANA PRASADA RAO):

a) Yes, sir.
b) In Kadapa District total cases of alienation is 17

(1) NGOs. - 8
(2) Educational Societies - 9

Total cases of alienation in other Districts (22)

(1) NGOs. - 10
(2) Educational Societies - 15

ఉ.11.50

**సభా కార్యక్రమం**

(సభలో తీవ్ర గందర గోళ పరిస్థితులు)

మిస్టర్ ఛైర్మన్ : ఈ వాతావరణంలో మనం అన్ని విషయాలు చర్చించుకున్నాము . అది కంటిన్యూ కాకుండా బయట ఉన్న వాతావరణం దృష్టిలో పెట్టుకుని మనం సమన్వయం పాటించి, పెద్దల సభ కాబట్టి హుందాతనాన్ని ప్రత్యేకపద్ధతిలో నిలబెట్టుకుందాము . గత రెండు సంవత్సరాల నుండి ఆ విధంగా మీరంతా కోపరేట్ చేసి మంచిపేరు తెచ్చుకున్నారు . అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . దానిని నిలబెట్టుకుంటూ పోదాము . ఇందుకు సంబంధించి ప్రస్తుతం ఒక అపీల్ చేసుకుని, హౌస్‌ను ఎడ్జర్న్ చేసుకుని తరువాత నా ఛాంబరులో కలిసి మాట్లాడుదాము . సోమవారం సభ వుంటుంది కాబట్టి అప్పటివరకు ముఖ్యమైన నిర్ణయాలు చేసుకుందాము అనుకున్నాము కాబట్టి దీని తరువాత అపీల్ ఇవ్వబడుతుంది .

(శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి లేచి మాట్లాడేందుకు ప్రయత్నం చేశారు )

వివేకానంద రెడ్డిగారూ, మీరు కూడా ఇందాక వున్నారు, మినిస్టర్, ఫ్లోర్‌లీడర్స్‌తో మాట్లాడి ఒక అభిప్రాయానికి వచ్చాము .

**విజ్ఞప్తి**

మిస్టర్ ఛైర్మన్ : ' రాష్ట్ర శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని, రాష్ట్ర ప్రజలను, అన్నిప్రాంతాల ఉద్యమ నాయకులను, ప్రత్యేకించి ఈ సభ కోరడమైనది .

ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని అందరూ సంయమనం పాటించవలసినదిగా, ఈ సభవారు ఏకగ్రీవముగా కోరుతూ, తీర్మానించడమైనది ' .

Now, The House is adjourned to meet again at 10.00AM on Monday the 14th December, 2009.

(Then the House adjourned at 11.51 A.M., to meet again at 10.00 A.M. on Monday, the 14th December, 2009.)